# వానా వానా... వందనం

ఈ వారం శృంగార కథ

గదినిండా గిన్నెలు... కురుస్తున్న వర్షం వాటినిండా పడుతోంది. అది వారిద్దరి తొలిరాత్రి. రజనీ... ఇలావచ్చి ఒళ్ళో కూర్చో అన్నాడు. ఛీ... అంది రజని......

రాత్రి ఎనిమిది గంటలైంది.

సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా వాతావరణం చల్లగా ఉంది. వర్షం చాలా పెద్దగా ఉండటంతో ఊరంతా నిద్రముసుగులోకి జారిపోయింది. చీకటికి చలి—నిశ్శబ్దం తోడై మొత్తం వాతావరణాన్నంతా మత్తుగా గమ్మత్తుగా మారుస్తున్నాయి. ఉండుండి ఎక్కడో పిడుగుపడిన శబ్దం... మళ్ళీ మొదలవుతున్న గాఢమైన నిశ్శబ్దం.

ఎనిమిది ఇంటూ ఎనిమిది అడుగుల గదిలో ఒక మూలగా కూర్పుని పైనుంచి ధారగా కారుతున్న చినుకుల వైపు నిస్సహాయంగా చూస్తున్నాడు సుదర్శనం. అతని మనసంతా అశాంతితో, ఎవరిమీదో తెలియని కోపంతో, ఏంచెయ్యాలో తెలియని నిస్సహాయతతో నిండిపోయింది.

గూట్లో పెట్టిన సన్నజాజుల మాల అంత చలిలోనూ తన అస్తిత్వాన్ని నిలుపుకుంటూ వింత సువాసనతో గదినంతా నింపుతోంది.

"ఛీ... ఛీ" అనుకున్నాడు సుదర్శనం.

"మల్లెలతో మత్తులతో కౌగిలితో, గిలిగింతలతో, పులకింతలతో కాగిరేగి ఒకరిలో ఒకరు కలిసిపోయి కరిగిపోయి ఒకరుగానే మిగిలిపోవాలని ఎంతగానో ఆలోచించిన ఈ రేయి, ఎన్ని అనుభవాలనో అనుభూతులనో ఊహించుకున్న ఈ రేయి ఇలా భారంగా, నిస్సారంగా గడచిపోవలసిందేనా...?" గదికి మరో మూల ఒద్దికగా ఒదిగి కూచున్న రజని మీద పడిందతని దృష్టి. రజని పోయగాల గని.

చూడగానే ఏమంత అందంగా కనిపించకపోవచ్చు కాని చూస్తున్న కొద్దీ మగవాడిలో పిచ్చిని రెచ్చగొట్టే అందం ఆమెది.

బయట చల్లగా ఉన్న వాతావరణానికి వయసు వెచ్చదనాన్ని కోరుకుంటూంటే ఎదురుగా ఉన్న రజని ఆ కోరికను మరింత తీవ్రం చేస్తోంది.

"రజనీ" పిలిచాడు సుదర్శనం. ఆమె అలోకగా కళ్లెత్తి చూసింది.

"ఏమిటీ పరిస్థితి!" అన్నాడతను.

ఆమె చిన్నగా నవ్వింది. పెదవులు విరిసీ విరియకుండా ఎర్రగా దొండపళ్ళలా ఉన్న ఆమె పెదవులను చూస్తుంటే వాటినలాగే అదిమిపట్టి మధువులేవో జుర్రుకోవాలనిపిస్తోంది. ఆమె మెడలోని పసుపుపచ్చనితాడు లైటు వెలుగుపడినప్పుడల్లా తళుక్కున మెరుస్తోంది. పచ్చగా ఉన్న ఆమె పాదాలు సుకుమారంగా ఉన్నాయి. కాళ్లకు కొత్తగా వచ్చిన మట్టెలు ఆమెలోని స్త్రీత్వానికి సంపూర్ణతను సంతరిస్తున్నాయి. మెడలో వల్లిపూసల దండ. వాళ్లిద్దరికీ పెళ్ళయి వారం రోజులైంది.

పెళ్లాళ్ల క్రితం పెళ్లి చూపులు జరిగిన నాటి వరకూ అపరిచితమైన ఆ ఇద్దరూ ఇప్పుడు ఒకే గదిలో... ఒకరవుదామని ఎంతో ఆశగా ఎదురు చూసిన ఆ నూతన దంపతులు ఒకే సమస్యను ఎదుర్కొంటూ నిస్సహాయంగా... చాలా దగ్గరగా ... ఎంతో దూరంగా...

"మనకిది తొలిరాత్రి కదూ!" నెమ్మదిగా అన్నాడు సుదర్శనం. ఆమె కొద్దిగా సిగ్గుపడింది. తల నెమ్మదిగా ఊపింది.

"ఎంత ఆనందంగా గడుస్తున్నదో చూడు" అన్నాడు. ఆమె నవ్వింది. నవ్వినప్పుడు ఆమె చెవికున్న లోలాకులు నెమ్మదిగా కదిలి మధుర సంగీత ధ్వనులు సృష్టించాయి.

ఆ మృదుత్వాన్ని అధిగమిస్తూ టపటపా చినుకుల శబ్దం.

పై కప్పు నుంచి కారుతున్న చినుకులు గదినిండా పేర్చిన గిన్నెల మీద పడి పెద్దగా శబ్దం చేస్తున్నాయి. వాన నీరు గదంతా నిండిపోకుండా చూసేందుకు పేర్చిన గిన్నెలు సగానికి పైగా గదిని ఆక్రమించేసాయి.

గదిలో తడవకుండా ఉన్న ఒక మూల అతను... ఒక మూల ఆమె ఏ మాత్రం కదిలినా తడిసిపోవడం ఖాయం.

రజనితో పాటు, పెళ్లయిన రెండు రోజులకి ఆ రోజే హైద్రాబాద్ వచ్చాడు సుదర్శనం శలవు లేదంటూ.

"శోభనం కూడా కాకుండానే వెళ్లిపోవడమేమిట్రా?" అన్నారు తల్లీతండ్రి. అయినా ఇప్పటిదాకా పెట్టిన శలవువల్ల వచ్చే జీతం నష్టంతో మరో రెండు రోజుల శలవుని కూడా చేర్చడమెందుకని ప్రయాణమయిపోయాడు. మొత్తం నష్టం వల్ల వచ్చేవేల ఎదుర్కోబోయే ఇబ్బందులను తలచుకుంటూ.

అయినా సుదర్శనం వాళ్ల స్వంత ఊరిలో ఇల్లుకూడా పెద్దదేం కాదు. రెండు గదులంతే. ఒక గదిలో ఏం మాట్లాడినా రెండో గదిలో స్పష్టంగా వినబడు తుంది.

మనసులు పెనవేసుకుని మమతలు కలబోసుకుని మధురిమల అంచులు తీరే తొలిరేయిని అటువంటి ఇంట్లో బెరుకు బెరుకుగా భయంగా గడుపుకోవడం అతనికి చిరాకనిపించింది కూడా.

అందుకే రజనిని తీసుకుని హైద్రాబాద్‌కి వచ్చేసాడు.

తనకున్నది ఒకటే గది అయినా స్వేచ్ఛగా

గడపొచ్చు. హాయిగా సుఖాలను పంచుకోవచ్చనే ఆలోచనతో.

ఊర్లో దిగేసరికి ఆఫీసు టైమయి పోవడంతో, రజనిని ముద్దు పెట్టుకోవటానికి తప్ప తీరిక దొరకలేదు.

ఆఫీసులో ఉన్నంతసేపు అదే ధ్యాస.

ఆఫీసు వదలగానే త్వరత్వరగా బయటపడి ఇంటికి బయలుదేరి వస్తూ వస్తూ ధార్లో సన్నజాజులు, స్వీట్లు కొనుక్కొచ్చాడు.

అప్పుడు మొదలైన వాన భోజనాలు చేసేసరికి కుండపోతగా మారి గదినంతా పడుకోడానికి కాదు కదా కూర్చోడానికి కూడా చోటు లేకుండా తడిపేసింది. ఇన్నాళ్లూ ఒంటరిగా జీవితం గడుపుతూండటంతో గది అవసరం పెద్దగా కనిపించలేదు. ఏదో ఒకలా సరిపెట్టుకునేవాడు. జీతానికి సరిపోయే అద్దెతో దొరికిన ఆ గది అతని కళ్లకు ఇంద్రభవనంలా అనిపించేది. తను అంతకు మించి ఎక్కువ అద్దె ఇచ్చుకుంటే తారుమారైపోయే తన ఆర్థిక పరిస్థితిని తలచుకుని ఆ గదితోనే సంతృప్తి పడేవాడు. సూర్య చంద్రుల మాటేమో గాని వానొస్తే మాత్రం ఇంట్లోనే ఉంటుంది. పెళ్ళి జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన సంఘటనల్ని వరుసగా కళ్లముందు కదిలాయి సుదర్శనానికి.

"మధ్య తరగతి బ్రతుకులింతే" అనుకున్నాడు బాధగా.

రజనివైపు చూసాడు. ఆమె అప్పటికే నిద్రపోతోంది కూచునే. ఆమె కూచున్న భంగిమ కోరికను రెచ్చగొట్టే విధంగా వుంది.

నిద్రలో చెదిరిన పైట మబ్బు తెరల చాటు చందమామల్ని కళ్లముందు నిలిపినట్టు ఉంది.

ఒక పక్కగా ఒదిగి కూర్చోవడం వల్ల లైట్ వెలుగులో నడుం మెలిక అందంగా మెరవసాగింది.

కంఠం కిందగా మొదలైన సన్నని రేఖ జాకెట్టులోకి దిగి అదృశ్యమవసాగింది. బరువుగా పీలుస్తున్న శ్వాసకు వక్షోజాలు లయబద్ధంగా కదలసాగాయి. పొత్తికడుపు తెల్లగా, నున్నగా పాల నురుగులా ఉంది.

కట్టుకున్న తెల్లచీర వెన్నెలని మురిపిస్తోంది. పల్చని తెల్లని జాకెట్టు లోంచి కనిపిస్తున్న నల్లని బ్రా, ఆమె ఒంటిని బిగుతుగా అంటిపెట్టుకుని యవ్వన



సంపదలని బంధించింది.

రెప్పగొదుతున్న ఆమె అందాన్ని రెప్పవేయకుండా చూస్తున్నాడు సుదర్శనం.

హఠాత్తుగా కరెంట్ పోవడంతో గదిని చీకటి ఆవరించింది. చీకట్లో తడుముకుంటూనే లేచి వెళ్ళి కొవ్వొత్తి వెలిగించాడతను.

సన్నని వెలుగులో రజని మరింత రమణీయంగా కనిపిస్తోంది. కవ్విస్తోంది. నిద్రలో చిన్నగా వంపు తిరిగిన ఎర్రని ఆమె పెదవులు మరిపిస్తున్నాయి. ఆహ్వానిస్తున్నాయి. ఒంట్లో కోరిక ఒళ్ళు విరుచుకుంటున్నా, ఆవేశం కట్టలు తెంచుకుంటున్నా అపరిచితుల్లా ఇలా దూరదూరంగా గడపవలసి వచ్చింది. అదీ శోభనం రోజు.

రమణీయంగా 'రజనీ'యంగా ఉన్న ఆమె అందాన్ని కళ్లతోనే తాగుతూ అలా ఎంతసేపు కూర్చున్నాడో అతనికే తెలీదు.

తన మీద కూడా చిన్నగా నీటిధార కురవడంతో ఉలిక్కిపడ్డాడు. అంతకంతకు ఆ ధార మరీ ఎక్కువ కావడంతో ఎక్కడ కూర్చోవాలో అర్థం కాలేదతనికి.

ఉన్న ఒకే ఒక్క పొడి స్థలంలో కూర్చుని నిద్రపోతోంది రజని. తనూ నెమ్మదిగా లేచి వెళ్ళి ఆమె పక్కనే కూలబడ్డాడు. ఉన్న ఆ కొద్దిపాటి చోటు ఇద్దరికీ చాలడం లేదు.

ఆ స్పర్శకే కదిలి కళ్లు తెరచింది రజని. చిన్నగా నవ్వింది మరోసారి పరిస్థితిని చూసి. తనూ నవ్వాడు సుదర్శనం.

"మీరు తడిసిపోతున్నారు" అందామె.

"అవును... నీ సైకంలో మోహంలో. ఇంకా తడిసి తడిసి అలాగే వెచ్చని నీ ఒడిలో నన్ను నేనే ఆరబెట్టుకోవాలి" తమకంగా చెప్పాడు.

"ఇలా జరగండి" అంది తను మరింత ఒదిగి కూర్చుంటూ.

"అవును... జరగాలి.. జరిగి మనం ఒకటై శోభనం జరిగేలా ఇంకా జరిగిపోతాను" ఆమెను కౌగిలించుకున్నంతగా జరిగాడు.

ఇద్దరికీ ఇరుకు ఇరుకుగా ఉంది మెత్తమెత్తగా వుంది.

కొద్దిసేపాగి అన్నాడు "ఇలాకాదు"

"ఏమిటి?" ప్రశ్నించిందామె.

"ఇలా సరిపోవటం లేదు. నేను ఆ మూల కూచుంటాను. నువ్వు లేచి నా ఒడిలో కూర్చో" చెప్పాడు.

"ఛీ... ఛీ..."

"ఛీ కాదు... ఇంకా ఎక్కువగా కలిసి పోవల్సిన రోజిది. దీంతోనే సంతృప్తి పడవలసి వస్తోంది. ఫర్వాలేదు. రా కూర్చో" ఆమెను లేపి తన ఒళ్లో




కూర్చోబెట్టుకున్నాడు.

వెచ్చగా వుంది.

ఎక్కడో మొదలైన సంచలనం ఒళ్లంతా పాకి, ఆవిర్లు కక్కుతోంది. ఆత్రంగా ఆమె పెదవులని అందుకున్నాడు. షాక్ కొట్టిన అనుభూతి ఇద్దరికీ.

బిగికౌగిలి బిగుసుకుంటోంది ఇద్దరి మధ్య.

ఎవరి ప్రయత్నం లేకుండానే పైట జారిపోయింది. ఆమె నిండైన... ఎత్తయిన గుండెలు అతని ఛాతి దగ్గర మెత్తగా ఒరుసుకుంటున్నాయి. ఆమెలో మునుపెన్నడూ ఎరగని... పేరు తెలియని ఫీలింగ్... ఎక్కడో సన్నగా వణుకు మొదలైంది.

దాన్ని తట్టుకునేందుకు ఆమె అతని మెడ చుట్టూ చేతులు వేసి మరింత దగ్గరగా జరిగి చిన్నగా 'జర్క్' ఇచ్చింది.

ఆ కదలికకు అతను రెచ్చిపోయాడు. మెత్తగా తగులుతున్న ఆమె నడుం భాగం అతని పిచ్చి పెంచుతోంది.

సన్నని ఆమె నడుం చుట్టూ అతని చేతివేళ్లు బిగుసుకుని గట్టిగా నొక్కాయి.

"అబ్బా" అందామె మత్తుగా.

ఎవరు ముందు చొరవ తీసుకున్నారో తెలియదు.

కన్ను మూసి తెరిచేంతలో కటిక నేలమీద, వానతో తడిసిన గదిలో... ఒకరిపై మరొకరు.

హడావుడిలో జారిపోయిన చీర ఎప్పుడు తప్పుకుంది జాకెట్‌హుక్స్ కూడా తప్పుకోవడంతో ఉలికిన ఆమె గుండెలు యువ్వనాశ్వాల్లా ఉరుకుతున్నాయి.

వాటిని అదిమి పట్టుకుని అదుపులోకి తీసుకురాసాగాయి అతని చేతులు. ఎన్ని ముద్దులో... ఎన్ని మురిపాలో... ఎన్ని కౌగిళ్ళో... ఎన్ని పరవళ్లో... కాలం స్తంభించిన ఆ గదిలో 'అర్ధనారీశ్వరతత్వం' ఆలాపనై వారిలో అస్తిత్వాన్ని పొందింది.

స్వర్గలోకపు సుఖద్వారాలు తెరచుకున్నాయి. విసురుగా తగిలిన గాలికి కొవ్వొత్తి ఆరిపోయింది. మోకాలు తగిలి గిన్నె దొర్లి పడింది.

★★ ★★ ★★ ★

వానతో తడిసిన రోడ్డు మీద అందమైన కారు మెత్తగా జారిపోతోంది. చినుకులు ఇంకా పడుతూనే ఉన్నాయి. గాలి విసురుగా వీస్తోంది.

కారు నడుపుతున్నాడు సుదర్శం... కాదు... సుదర్శన్‌రావు.

పక్కనే రజని...

ఇప్పుడు సుదర్శన్ పేరు పక్కన బిజినెస్ మాగ్నెట్ అన్న క్వాలిఫికేషన్ వుంది. రజని పేరు మీద ఎన్నో వ్యాపారాలు ఉన్నాయి. కొన్ని వ్యాపారాల్లో షేర్ వుంది.

ఇప్పుడు వారుంటున్నది ఇల్లు కాదు... పెద్ద భవనం.. అందులో అన్నీ ఉన్నాయి. అవసరాల స్థాయిని వారెప్పుడో దాటిపోయారు. లగ్జరీలను కూడా చులకనగా చూసే స్థాయికి వచ్చారు.

ఒక్క మాటలో చెప్పాలంటే సుదర్శనం... సారీ... సుదర్శనరావు ప్రముఖ లక్షాధికారుల్లో ఒకడు.

కానీ, రజనికి అతనికి మధ్య ఎప్పుడు ఏర్పడిందో గానీ కమ్యూనికేషన్ గాప్ అగాధంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. శరీరాలు పక్క పక్కనే ఉన్నా అనుభూతులు దూరమయ్యాయి. అనుభవాలు కరువయ్యాయి.

"ఎందుకయింది ఇలా?" ఆలోచిస్తున్నాడు

సుదర్శన్‌రావు. మధ్య తరగతి బతుకులో కష్టాలను ఎదిరించి వాటిని ఇక తను భరించలేననుకునే స్థితిలో వ్యాపారానికి దిగి డబ్బు సంపాదించాలన్న ఆశతో రజనిని నిర్లక్ష్యం చేశాను!''

ఏమో... కావచ్చు.

తలతిప్పి పక్కనే ఉన్న రజనిని చూశాడు. ఆమె ఇద్దరు పిల్లల తల్లంటే ఎవ్వరూ నమ్మలేరు. ఆమెకూడా ఏదో ఆలోచిస్తుంది.

మళ్లీ కారు డ్రైవింగ్‌పై దృష్టి నిలిపాడతను.

దూరంగా పెద్ద మర్రిచెట్టు.

అక్కడ. ఆ మర్రిచెట్టు మొదట్లోని చప్టాపై ఎవరో ఇద్దరు. బహుశా బిచ్చగాళ్లు కావచ్చు. చలిని తట్టుకోలేక ఒకరిపై ఒకరు వాలిపోతూ కాగిపోతూ ఆడ— మగా...

ఆ దృశ్యం చూడగానే తన 'తొలిరాత్రి' గుర్తొచ్చింది అతనికి.

మెల్లిగా కారాపాడు. దిగాడు.

''రజనీ'' పిలిచాడు. ఆమె తలతిప్పి చూసింది.

''దిగు'' అన్నాడు. ఒక్క క్షణం చూసి ఆమె కూడా దిగింది.

ఆమె నడుం చుట్టూ చెయ్యి వేసి దగ్గరగా లాక్కున్నాడు. ఆమె ఆశ్చర్యంగా చూసింది.

పెళ్ళయిన కొత్తలోని రోజులు గుర్తొచ్చాయామెకు. ఎందుకు దూరమయిపోయాయా రోజులు.

ఇద్దరూ నెమ్మదిగా నడవసాగారు. తలమీద పడుతున్న చినుకులు పూలజల్లులా ఉన్నాయి.

మాటలు లేవు... మౌనమే. కాని ఎన్నో అనుభూతులని అందిస్తోంది.

దాదాపు అరగంట అలా నడుస్తూనే ఉన్నారు. తడిసిపోతూ ఒకరికొకరు మరొకరిలో వేడిని రగిలిస్తోంది.

కారు దగ్గరకు చేరుకున్నారు. నెమ్మదిగా ఆమె పెదవులను తన పెదవులతో అందుకున్నాడతను. బిగి కౌగిలిలో కలుసుకున్నారిద్దరూ.

కారు వెనక డోరు తీసి ఆమెను పడుకోబెట్టాడు.

తనూ ఆమె మీదకు వంగి అన్నాడు ''తొలిరాత్రి గుర్తొస్తోంది కదూ!''

''ఊఁ'' చెప్పింది.

''ఆ అనుభూతి మళ్లీ మనల్ని ఇలా మరోసారి కలుపుతుందనుకోలేదు. అప్పుడప్పుడు తలుచుకోడానికైనా అలాంటివి ఉండాలి కదూ'' అన్నాడు.

''అవును... మీరు చెప్పిందెంతో నిజం'' నెమ్మదిగా అందామె.

మళ్ళీ మాటలు కరువయ్యాయి. మత్తులు పురి విప్పాయి.

ఆమె సమక్షంలో అతనేదేదో అయిపోతూ అనుకున్నాడు ''థాంక్స్... వానా... వానా... వందనం'' తను పోగొట్టుకున్నదేమిటో అతనికి తెలిసింది. కావలసిందేమిటో కూడా ఆరంభమైంది.

బైట వాన ఇంకా కురుస్తూనే ఉంది... లోన వేడిని పెంచుతూ.

●

# అద్భుత ప్రపంచం

అతని పేరు విలియమ్స్... ఆమె పేరు లీనా...

ఇద్దరికీ కొద్ది పరిచయం తప్ప పెద్ద దగ్గరతనం లేదు. ఒక రాత్రి ఒక మిత్రుడి యింట్లో పార్టీలో కలిశారు. రకరకాల మాటలు, జోకులు, చేష్టలూ, మందు... మంచి తిండీ... పార్టీ మంచి హుషారుగా వుంది. ఒక్కొక్క చోట నలుగురైదుగురు గుంపులా, ఆపార్టీ రాత్రిని అనుభవిస్తున్నారు. విలియమ్స్, లీనా మరో యిద్దరూ ఒక్క గుంపుగా చేరారు. మాటల మధ్యలో, నీ సరదా ఏమిటంటే? నీ సరదా ఏమిటన్న చర్చ వచ్చింది.

కాళ్ళకి చక్రాలు కట్టుకుని స్కేటింగ్ చెయ్యటం తనకి చాలా సరదా అన్నాడు విలియమ్స్. ఒంటిమీద వీలున్నంత తక్కువ కప్పుదలతో చల్లటి స్విమింగ్‌పూల్‌లో ఈత తన సరదా అని లీనా అంది. గుంపులో వున్న మిగిలిన యిద్దరూ యిదేమంత ప్రత్యేకత వున్న సరదాలు కావు అన్నారు. అంతే ఆ యిద్దరికీ పట్టుదల పెరిగింది. పార్టీ పూర్తయ్యేలోపే ఓ నిర్ణయానికి వచ్చారు.

నెల తిరిగేలోపల తన స్కేటింగ్‌కి అంతకుముందు లేని ప్రత్యేకత సాధిస్తానన్నాడు విలియమ్స్. అతను ప్రత్యేకత సాధించిన నాడే తన ప్రత్యేకతని కూడా ప్రదర్శిస్తానంది లీనా.

ఆరోజు నుంచీ విలియమ్స్ తన మెదడుకి పని చెప్పాడు. ఒక సినిమాలో చూపిన దృశ్యం అతని ఆశలకి ఆధారమైంది. పొలాల్లో మందుకొట్టే యంత్రాలకి ముందు చక్రాలుంటాయి. ఆ చక్రం గాలికి తిరిగి యంత్రంలో వున్న మందుని పొలాలమీదకి చిమ్ముతుంది. అటువంటి చక్రాన్ని ఆధారం చేసుకుని స్కేటింగ్ ఆరంభించాడు. గాలికి చక్రం తిరగటం వల్ల ఏర్పడిన చలనం వల్ల అతని స్కేటింగ్ స్పీడ్ పెరిగింది. నెల తిరక్కముందే తన స్కేటింగ్ ప్రదర్శనని యిచ్చాడు విలియమ్స్.

గంటకి ఇరవై కిలోమీటర్ల వేగంతో సాగే సాధారణ స్కేటింగ్‌కి, విలియమ్స్ సాధించిన స్కేటింగ్ వేగానికి చాలా తేడా వుంది. ఎవరూ ఊహించనంత వేగంగా విలియమ్స్ స్కేటింగ్ చేశాడు. గంటకి దాదాపు యాభై కిలోమీటర్ల వేగంగా చక్రాలమీద అతని పయనం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆ ప్రదర్శనని కళ్ళారా చూసిన లీనా ఆశ్చర్యపోయింది. ఎంతో ఉత్సాహపడింది. అక్కడ వున్న అందరికీ ఆనాటి పార్టీ గురించి లీనాయే వివరంగా చెప్పింది.

విలియమ్స్ తన స్కేటింగ్ ప్రత్యేకతని నిలబెట్టుకున్నాడు. మరి నీసంగతేమిటని ఎవరూ ప్రశ్నించక ముందే లీనా తన మనసులోని ఉద్దేశ్యాన్ని అందరికీ వివరించి వారిని మరింత ఆశ్చర్యపరిచింది.

'విలియమ్స్ యిదే విధంగా తన స్కేటింగ్‌లో మరో పదికిలోమీటర్ల అదనపువేగం సాధిస్తే... అతనితో కలిసి ఆనందంగా, అర్థనగ్నంగా నా స్విమ్మింగ్ డ్రెస్‌తో నేను స్కేటింగ్ చేస్తా. చేస్తూ చేస్తూ సముద్రతీరం చేరి అతని ముందు నగ్నంగా అతనికీ నాకూ తృప్తికలిగేలా సముద్రంలో ఈదుతా... అంతేకాదు అతను నామంచి ఏం కోరుకుంటే అది యిస్తా...' అంది.

విలియమ్స్ సరదాకి స్కేటింగ్‌లో అతని వేగానికి ఒక అర్థం అందరికీ కనిపించింది. కానీ లీనా సరదా వెనుక అర్థం ఎవరికీ అర్థం కాలేదు. అదే విషయం ఆమెని అడిగితే బదులుగా నవ్వింది. ఆ నవ్వులో 'నా సరదా నాది... మీకే' అన్న కవ్వింపు వుంది తప్ప సమాధానం ఏంలేదు.

కానీ ఆ కవ్వింపు విలియమ్స్‌ని ఉద్దేశించి అహోరాత్రులు కష్టపడుతున్నాడు స్కేటింగ్‌లో మరో పది కిలోమీటర్ల వేగం సాధించటానికి. ఈసారి యీ వేగం లీనా కోసం. ప్రపంచంలో అనేక రకాల సరదాలు... కానీ అతని సరదాకి ఎంతమాత్రం పొంతనలేని ఆమె సరదా. వీరిద్దరు చివరికి యీ సరదాల కారణంగా మరో రెండు నెల్లో ఒక్కటవ్వటం చిత్రమైన ప్రేమ కథలా ముగిసింది.

— రావు